క్లుప్తంగా

కుమ్మరలు అన్ని రంగాల్లో రాణించాలి



బాలానగర్: కుమ్మరలు అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంఘం జిల్లా కోశాధికారి రవిశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమ్మరలు రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోపాల్, శివ, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జాగృతి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జాగృతి జిల్లా కన్వీనర్ డాక్టర్ వెంకట్రామూర్తి మాట్లాడుతూ కవిత బతుకమ్మ కార్యక్రమంతో తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా కోకన్వీనర్ ఎస్.ప్రభాకర్, దేవరకద్ర ఇన్‌చార్జి రాంచందర్‌జీ, మహబూబ్‌నగర్ ఇన్‌చార్జ్ శ్యాంప్రసాద్, రవికుమార్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

పీయూలో స్వాగతోత్సవం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో తెలుగు డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పలువురు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపకులు అర్జున్, కృష్ణయ్య, బషీర్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అడ్డాకుల: సైబర్ నేరాలతో మోసపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూసాపేట ఎస్‌ఐ నరేష్ అన్నారు. మూసాపేట మండలం జానంపేటలో సోమవారం రాత్రి పోలీసులు కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ నరేష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్లు, మెసేజ్‌లకు ఎవరూ స్పందించవద్దని అన్నారు. బ్యాంకుల పేరుతో వచ్చే నకిలీ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. బాలికలు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై కళాజాతా బృందం ప్రజలను చైతన్యం చేసింది. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది కృష్ణ, సురేష్, రాములు, జగదీశ్ ఉన్నారు.

వీడ్కోలు సమావేశం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జలజం అరుంధతిరాయ్, డైరెక్టర్ సుషమ్మారాయ్ విద్యార్థులను అభినందిస్తూ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రహీమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ డిపోలో సోమవారం ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ ఆర్‌ఎం సత్యనారాయణ, డిపో మేనేజర్ సుజాతలు మజ్జిగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాంజీ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బాలానగర్: మండలంలోని కేతిరెడ్డిపల్లి జాతీయ రహదారిపై సోమవారం ఆటో బోల్తా పడిన ఘటనలో భార్యభర్తలకు తీవ్రగాయాలు కాగా, కూతురికి స్వల్పగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిడ్జిల్ మండలం కొత్తపల్లికి చెందిన కృష్ణానాయక్ భార్య లక్ష్మి, కూతురు పూజలతో కలిసి హైదరాబాద్ వైపు నుంచి ఆటోలో వస్తున్నారు. కేతిరెడ్డిపల్లి శివారులోని జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వాహనం ఓవర్‌టేక్ చేయడంతో ఆటో కిందపడి కృష్ణ, లక్ష్మిలకు తీవ్ర గాయాలు కాగా, కూతురు పూజకు స్వల్ప గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో గాయపడిన వారిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్



జిల్లా కేంద్రంలో ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్

- జడ్చర్లలోని బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 422 మంది ఓటర్లకు గాను 404 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ నర్సింహా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.
- దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 28 మంది ఓటర్లు ఉండగా, 26 మంది ఉపాధ్యాయులు ఓటు వేశారు. తహసీల్దార్ జ్యోతి, డీటీ రహమాన్ ఎన్నికలను పర్యవేక్షణ చేశారు.
- మిడ్జిల్ మండలంలో మొత్తం 16 ఓట్లకు గాను 15 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తహసీల్దార్ రాజీవ్‌రెడ్డి పర్యవేక్షించారు. కోయిల్‌కొండ మండలంలో 33మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ ప్రేమ్‌రాజ్ తెలిపారు. మూసాపేట, అడ్డాకుల మండలాలకు చెందిన 35 మంది ఓటర్లలో 30మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భూత్పూర్ మండలంలో 52 మంది ఓటర్లకు గాను 48 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ చెన్న కిష్టన్న తెలిపారు. గండేడ్, మహమ్మదాబాద్: ఉమ్మడి మండలంలో 93.16శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ జ్యోతి తెలిపారు. 117 ఓట్లకు గాను 109 ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి బాలానగర్ మండలంలో 26 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.



పిల్లలను ఎత్తుకొని ఓటు వేయడానికి వస్తున్న ఓటర్లు



దేవరకద్రలో పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు తరలిస్తున్న అధికారులు



బ్యాలెట్ పేపర్ బాక్స్‌లో వేస్తున్న ఓటరు



పోలింగ్ కేంద్రానికి వస్తున్న అభ్యర్థి కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డి..



పీఆర్‌టీయూ అభ్యర్థి..



మూసాపేట పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు, అధికారులు



చిన్నచింతకుంటలో ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు



గండేడ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



భూత్పూర్‌లో వైద్య సేవలను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి కృష్ణ



పోలింగ్ కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు



ఓటు వేసేందుకు వస్తున్న ఓటర్లు



వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి..



ఓటు వేసిన మహిళలు



బాక్స్‌లను సీల్ చేస్తున్న సిబ్బంది



పోలింగ్ కేంద్రానికి వస్తున్న అభ్యర్థి విజయ్‌కుమార్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు, సర్టిఫికెట్లను పొందిన విద్యార్థులతో మాస్టర్ ఎస్‌కే మోసీన్

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి 29వ డూజో జిల్లా స్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో పట్టణానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు అర్బన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్‌కే మోసిన్ తెలిపారు. విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఫలక్ ఫతాన్, కె.వర్షిణి, మహిధర్ బంగారు పతకాలు, గాయత్రి, మనోవికాస్ రజతం, సుస్వర, కె.రాకేశ్, అభిలాష్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పలువురు విద్యార్థులు బెల్టు గ్రేడింగ్ పరీక్షలో వివిధ బెల్టులు, సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు. పతకాలు సాధించడం పట్ల డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా చీఫ్ సాలంబిన్ ఉమర్, మాస్టర్ ఎస్‌కే మోసీన్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పతకాలు..

జడ్చర్ల పట్టణంలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నీలో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో మహ్మద్ అమాన్‌ఖాన్ బంగారు పతకంతో పాటు గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మహ్మద్ సాబేర్‌పాష, మారియ, షేక్ అర్సలాన్, మునజ్జా, ఉస్మాన్, జవాద్ బంగారు పతకాలు, ఉజేష్ షరీఫ్, నస్రబేగం, మహ్మద్ ఖాజాపాషా, ఆది నవీన్ కుమార్, ఫైసల్ రజత పతకాలు, వెన్నెల, గణేష్, అజయ్, సాయి ప్రణీత్‌లు కాంస్య పతకాలు సాధించినట్లు వెల్లడించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో జహంగీర్‌పాష ఖాద్రీ

తృతీయ స్థానం..

జడ్చర్ల: ఈనెల 10 నుంచి 13వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించినట్లు పీఈటీ శంకర్‌నాయక్ తెలిపారు.

సల్కర్‌పేట్‌లో 'కంటివెలుగు'

గండేడ్: మండలంలోని సల్కర్‌పేట్‌లో సోమవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరంలో మొత్తం 141 మందికి కంటి వైద్యం చేయగా, వారిలో 12మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు గుర్తించారు. 24మందికి రీడింగ్ అద్దాలు ఇవ్వగా, మరో 38 మందికి వివిధ కంటి సమస్యలపై కంటి అద్దాలు అవసరమని వైద్యులు రెఫర్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ చెన్నమ్మ, వైద్యులు ఆరీఫ్, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది శాంతమ్మ, శైలజ, అరుణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

గండేడ్: పశువుల్లో ప్రమాదకరంగా వ్యాపిస్తున్న లంపిస్కిన్ వ్యాధిపట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వ్యాధిబారిన పడ్డ పశువులకు చికిత్స చేశారు. కార్యక్రమంలో సిబ్బంది జయంతి, మల్లయ్య, గోపాల్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన ముఖ్యం

మహమ్మదాబాద్: ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, జిల్లా నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నాయపల్లిలో ఏర్పాటు చేసిన హనుమాన్ అలయ ప్రారంభం, విగ్రహ, నవగ్రహ, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి రూ.50వేలు విరాళం ఇవ్వగా, కాంగ్రెస్ నాయకుడు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి రూ.లక్ష విరాళంగా అందించారు. కార్యక్రమంలో నాయకులు జితేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రాములు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం తగదు

గండేడ్/మహమ్మదాబాద్: గ్రామాల్లో అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మండలంలోని సర్పంచ్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, డ్వాక్రా సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం గండేడ్ మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఆదాయాలను సమకూర్చుకునేందుకు గ్రామంలో చెత్తను సేకరించి నిప్పుపెట్టకుండా ఎరువులను తయారు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. మండలంలో మరో నాల్గు గ్రామ పంచాయతీల్లో షెడ్డుల నిర్మాణాలు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. ప్రతి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి అన్నారు. బహిరంగ మలమూత్ర, విసర్జన నిషేధిత గ్రామాలుగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో ఏపీఓ హరిచంద్రుడు,ఏపీఎం బాలకృష్ణ, ట్రైనర్స్ రవికుమార్, పవన్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి

స్వయం పరిపాలన దినోత్సవం



అడ్డాకుల: మూసాపేట మండలంలోని తుంకినీపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓగా శ్రీరామ్, హెచ్‌ఎంగా తేజావంత్‌తో పాటు మరి కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన సాయిప్రియ, రాము, సిద్ధార్థ, మాధవిలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మణ్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాములు, ఉపాధ్యాయుడు కురుమయ్య తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు రానివ్వం

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవాబుపేట: మండల కేంద్రంలోని పెద్ద చెరువుకట్ట గత ఏడాది భారి వర్షాలకు తెగిపోవడంతో తాజాగా కొనసాగుతున్న కట్ట మరమ్మతు పనులను సోమవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టను గతంలో కంటే ధృడంగా నిర్మించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.50లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. చెరువును మరింతగా అభివృద్ధి చేసి ఆయకట్టు రైతులకు మరింత చేయూత అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నర్సింలు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

జడ్చర్ల: మండలంలోని పెద్ద ఆదిరాలకు చెందిన వార్డు సభ్యులు పాండు, మల్లేష్‌లతో పాటు వివిధ పార్టీలకు చెందిన శ్రీకాంత్, హరీశ్, అంజి తదితరులు సోమవారం జడ్చర్లలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.వారికి పార్టీ కండువాలు వేసి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు రఘుపతిరెడ్డి, రాంలింగారెడ్డి, రాంమ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేటలో చెరువుకట్ట మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఎల్లమ్మ, బీరప్ప పండుగ..

మిడ్జిల్: మండలంలోని వేముల, చిల్వేర్ గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ, బీరప్ప పండుగలలో సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాండుయాదవ్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం..

బాలానగర్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉమ్మడి పాలమూర్, రంగారెడ్డి జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం మహిళా వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.20వేల నగదును హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన టీం గెలువగా, రెండో బహుమతి బాలానగర్ మండల బాలికల రెసిడెన్సియల్ కళాశాల గెలుపొందింది. మూడో బహుమతి వికారాబాద్‌కు చెందిన గురుకుల విద్యార్థులు గెలుపొందారు. వీరికి ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు.

రామలింగేశ్వరాలయంలో అన్నదానం

అడ్డాకుల: మండలంలోని కందూర్ శివారులో స్వయంభూగా వెలిసిన శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. మూసాపేట ఎస్‌ఐ నరేష్ సహకారంతో ఆలయం పక్కన ఉన్న కల్యాణ మండలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ శ్రీకాంత్ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఈఓ రాజేశ్వర శర్మ, ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, సర్పంచ్‌లు మంజుల, విజయలక్ష్మి, కల్పన, సుజాత, సుమతమ్మ, అనురాధ, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మహమ్మదాబాద్: అనుమతి లేకుండా కొత్లాబాద్‌కు చెందిన ట్రాక్టర్‌లో అనుమతి లేకుండా పగిడ్యాల్ వాగు సమీపంలో ట్రాక్టర్‌తో ఇసుక తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు మహమ్మదాబాద్ పోలీసులు తెలిపారు.

అనుమతి తప్పనిసరి..

కోయిల్‌కొండ: మండలంలో అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ శ్రీనయ్య అన్నారు. సోమవారం తెల్లవారుజామున మండలంలోని కుస్మద్‌పల్లి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలించవద్దని తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న మహిళలు

స్టేషన్ మహబూబ్‌నగర్: వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాసవీ కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంతర్జాతీయ వాసవీ క్లబ్ సీనియర్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ విజయం సాధిస్తున్నట్లు తెలిపారు. షాట్‌సర్క్యూట్ వల్ల పద్మావతీకాలనీకి చెందిన ఆటో నర్సింలు ఇళ్లు కాలిపోవడంతో వారి కుటుంబానికి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలతో పాటు నగదు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, సత్యవతి, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి, ప్రధాన కార్యదర్శి ఎదిరె శ్రీదేవి, కోశాధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.